విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 6, ఏప్రిల్ 2024

ఇండియా కూటమి అనంత అర్బన్ అభ్యర్థిగా సి.జాఫర్

సిపిఐ, సిపియం, కాంగ్రెస్ కూటమి నుంచి బరిలోకి..

విశాలాంధ్ర, అనంతపురం : అనంతపురం అర్బన్ అసెంబ్లీ అభ్యర్థిగా సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి.జాఫర్‌ను రాష్ట్ర సీపీఐ రాష్ట్ర సమితి శుక్రవారం ప్రకటించింది. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ కూటమి తరఫున ఆయన ఎన్నికల బరిలో నిలవనున్నారు.

ఆటో బోల్తా.. 15 మంది కూలీలకు గాయాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: బుధగవి గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 15 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. విడపనకల్లు మండలం మాలాపురం గ్రామానికి చెందిన కూలీలు ఉరవకొండ మండలం ఇంద్రావతిలో మిరపను తొలగించేందుకు ఆటోలో వెళుతున్న వెళ్తుండగా బుధగవి గ్రామ సమీపము వద్ద ఆటోకు గొర్రెలు అడ్డం రావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది గాయపడిన వారిని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. ఈ సంఘటనపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేశారు.

జీ తెలుగులో టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ

సందడి చేసిన ఫ్యామిలీ స్టార్‌తో ఉగాది

విశాలాంధ్ర-అనంతపురం: జీ తెలుగు ఈ ఉగాదికి మరో అదిరిపోయే కార్యక్రమంతో వచ్చేస్తోంది. టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామిలీ స్టార్‌తో ఉగాది ఉమ్మడి కుటుంబం ఈ నెల 7వ తేదీన సాయంత్రం 6 గంటలకు, మీజీ తెలుగులో ప్రసారమవుతున్నదని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఇక డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ్ దేవరకొండకోసం ప్రత్యేకంగా చేసిన స్కిట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుందన్నారు. సరదాలతో సంబరంగాసాగే ఈ కార్యక్రమంలో విజయ్ తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ ను ప్రదర్శించారు. జీతెలుగు నటీనటులు, ప్రముఖ సినీతారలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో తదనంతరం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రేక్షకులని అలరిస్తున్న సూపర్ జోడి ఈవారం మృణాల్ ఠాకూర్ రాకతో జోడీలు మరింత జోష్ పెంచారు. ఆటలు, పాటలు, అల్లరి, అద్భుత ప్రదర్శనలు, సరదా సంబరాలతో సాగిన ఈ ఉగాది ప్రత్యేక కార్యక్రమాలని మీరూ తప్పక వీక్షించాలని కోరారు.

గెలిపిసే నియోజకవర్గ అభివృద్ధికి కృషి ...

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల, జాతీయ పార్టీ నాయకులు తనను ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారని ప్రజలు తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యతో పాటు ఆగిపోయిన హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ పనులను కూడా పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీటిని అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం మిరప పంట సాగు చేసిన రైతులు ధరలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా రైతుల పక్షాన తాను పోరాటం చేస్తానన్నారు. పిసిసి అధ్యక్షులు షర్మిల అయిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానున్నదని తెలిపారు. విభజన తర్వాత రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హెూదాతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కూడా ఆగిపోయింది అన్నారు. వీటిని సాధించడంలో గత పది సంవత్సరాల పరిపాలనలో ఉన్న తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి పార్టీలు రెండు కూడా విఫలం చెందైన్నారు. రెండు పార్టీలు కూడా బిజెపికి స్నేహపూర్వకంగా కొనసాగుతున్నారని విభజన హామీలను సాధించి రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదన్నారు. కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అములు చేయనున్నదని తెలిపారు. విభజన హామీలతో పాటు ప్రతి మహిళకు లక్ష రూపాయల నగదు, రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ప్రతి సంవత్సరం 2.20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య నాలుగు వేల రూపాయల పింఛన్లు వికలాంగులకు 6వేలు అందివ్వడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుం టున్నారని రాహుల్ గాంధీ చేపట్టిన జోడయాత్ర పెద్ద ఎత్తున విజయవంతమైన అన్నారు. రాష్ట్రంలో షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కానున్నదని తెలిపారు.

నూతన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిగా డా.వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం ఉదయం 08:47 గంటలకు నూతన జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారిగా డా.వి.వినోద్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఇంచార్జి జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ నుంచి వినోద్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కలెక్టర్ ఛాంబర్‌లో ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ పూల మొక్క అందించి ఘన స్వాగతం పలికారు. ముందుగా కలెక్టరేట్‌కి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కి డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పూల మొక్కలు అందించారు. కార్యక్రమంలో ఆర్డీఓ జి.వెంకటేష్, కలెక్టరేట్ ఏఓ అంజన్ బాబు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్ పాల్గొన్నారు.

టీడీపీ ప్రజలకు చేసింది శూన్యం

శింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

విశాలాంధ్ర-శింగనమల: గార్లదిన్నె మండలం ఇల్లూరు, ముంటిమడుగు గ్రామాల్లో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీరాంజనేయులు ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గడపగడపకు తిరుగుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో ఫలానా సంక్షేమ చెప్పుకోవటానికి అనేకంగా ఉన్నాయని, టీడీపీ ప్రజలకు ఏం చేసిందో చెప్పుకోవడానికి ఏమీ లేక ప్రభుత్వంపై ఆ పార్టీ నాయకులపై విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారని విమర్శించారు. టీడీపీ అనేక వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందన్నారు. ఓట్ల కోసం తప్పుడు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. అమూల్యమైన ఓటును ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణకు, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీరాంజనేయులు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు.

నువ్వు తరిమేసిన జాకీ పరిశ్రమ స్థానంలోనే.. మేము పరిశ్రమలు తెస్తాం

-ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మహిళల ఉసురు తగలక తప్పదు

-మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: మహిళలకు ఉపాధి కల్పించాల్సిన పరిశ్రమలను వెళ్లగొట్టిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి.. మహిళల ఉసురు తగలక తప్ప దని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. శుక్రవారం మండలంలోని పుల్లలరేవు, గొంది రెడ్డిపల్లి, యర్రగుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి పరిటాల సునీత వివరించారు. పుల్లలరేవు గ్రామంలో టిడిపి హయంలో రూ.కోట్ల రూపాయల నిధులతో సిసిరోడ్లు, దోబీఘాట్, అంగన్వాడీ భవనం, వాటర్ ప్లాంట్, బీసీ కమ్యూనిటీ భవనం, నీరు చెట్టు పనులు, గొందిరెడ్డి పల్లి రోడ్ వేశామన్నారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గొందిరెడ్డిపల్లి గ్రామంలో టిడిపి హయాంలో సిసి రోడ్లు, చెక్ డ్యాంలు, కల్వర్టులు, దేవస్థానం కమ్యూనిటీ భవన్, నీరు చెట్టు పనులకు రూ.కోట్లు వెచ్చించామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సమస్యలు గ్రామంలో ఉన్నా వాటిని పట్టించుకోలేదన్నారు. పైగా ఎర్ర మట్టిని అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపా యలు గడిస్తున్నారని ఆరోపించారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు యర్రగుంట గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు.. రాప్తాడు మండల కేంద్రానికి సమీపంలో తాము జాకీ పరిశ్రమలు తీసుకొస్తే ఎమ్మెల్యే సోదరులు కమీషన్ కోసం దానిని వెల్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పరిశ్రమ వచ్చి ఉండి ఉంటే చుట్టుపక్కల గ్రామాల మహిళలకు ఉపాధి దొరికి ఉండేదన్నారు. ప్రజలకు మంచి చేసే ఒక ఆలోచన కూడా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేయలేదన్నారు. పైగా టీడీపీ నాయకులను ఎన్ని ఇబ్బందులు పెట్టారో వాటన్నింటికీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం, ఆత్మకూరు గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు సునీత సమక్షంలో పార్టీలో చేరారు. తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు.

టీడీపీ ప్రజలకు చేసింది శూన్యం

విశాలాంధ్ర-శింగనమల: గార్లదిన్నె మండలం ఇల్లూరు, ముంటిమడుగు గ్రామాల్లో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీరాంజనేయులు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఐదేళ్ల జగనన్న పాలనలో చేసిన సంక్షేమాన్ని వివరిస్తూ రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వైసీపీ పాలనలో ఫలానా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాం అని చెప్పుకోవటానికి అనేకంగా ఉన్నాయని, టీడీపీ ప్రజలకు ఏం చేసిందో చెప్పు కోవడానికి ఏమీ లేక ప్రభుత్వంపై పార్టీ నాయకులపై విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారని విమర్శించారు.

కలుషిత నీటి సరఫరాపై ఆగ్రహం

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలోని ఇంద్రానగర్ ఐదవ లైను కాలనీలో కలుషితమైన తాగునీరు సరఫరా కావడంతో ఆ కాలనీ ప్రజలు శుక్రవారం నిరసన తెలిపారు. తాగునీరు దుర్వాసన వస్తున్నాయని. ఇలాంటి నీటిని ఎలా తాగాలని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి స్వచ్ఛమైన నీటిని అందించాలని కాలనీ మహిళలు కోరారు. ఆర్డబ్ల్యుఎస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనారోగ్యానికి గురవుతున్నామని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

చిరస్మరణీయులు బాబు జగ్జీవన్ రామ్

పామిడిలో నివాళులర్పిస్తున్న నాయకులు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: స్వాతంత్ర్య సమర యోధుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డా.బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయులని కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి ఉన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ కేంద్ర కేబినెట్ మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు.

అణగారిన వర్గాల ఆశాజీవి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నవోదయ కాలనీలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అతి చిన్న వయసు లోనే స్వాతంత్రం కోసం సమసమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, వారిలో చైతన్యం తెచ్చేందుకు అనేకమైన పోరాటాలు చేసిన పోరాటయోధుడు జగ్జీవన్ రామ్ అని చెప్పారు.

యాడికిలో నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రాజకీయవేత్తలకు ఆదర్శం

విశాలాంధ్ర-పామిడి: ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 117 జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం ససారం జిల్లా చంద్వా వీరి స్వస్థలం. బీహార్ హరిజన సేవక్ సంఘ్ కార్యదర్శిగా పనిచేశారు. 1952 నుండి 1980 మధ్య కాలం లో కేంద్ర మంత్రివర్గంలో రవాణా, కమ్యూనికేషన్,రైల్వే,కార్మిక, వ్యవసాయ మొదలైన మంత్రిత్వ శాఖలను నిర్వహించారు, అత్యధిక కాలం 28 సంవత్సరాలు కేంద్రమంత్రిగా కొనసాగి రికార్డులు నెలకొల్పారు. హరిజనుల జీవన స్థితిగతుల వికాసం కోసం జీవితాంతం కృషి చేసిన వీరు 8-7-1986 మరణించారు. ఈ కార్యక్రమంలో ఏం సి సుంకన్న, కుమాస్వామి,మండ్ల శ్రీనివాసులు, గోవిందు, ఎమ్మార్పీఎస్ రాజు, వెంకటేష్, లాలప్ప, సాకే ఓబులేసు, మల్లికార్జున, దండోర లాలప్ప, మునగల సునీల్, మునగల రంగనాయకులు, మల్లేష్, సుధీర్, పాల్గొన్నారు.

(అనంతపురంజిల్లా)

ఆర్డీజీ 24:నివాళులు అర్పిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

(23)జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

విశాలాంధ్ర-ఉరవకొండ: సంస్కరణవాది, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 116 వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉరవకొండలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తూనే సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని చెప్పారు. దళితుల హక్కుల అమల్లో కీలక పాత్ర పోషించడంతో పాటు వారు విద్యావంతులుగా, ఆత్మాభిమానం

మోటార్ సైకిల్‌ను ఢీకొన్న బొలెరో వాహనం..

భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని అనంత వెంకటరామిరెడ్డి కాలనీ చెక్ పోస్ట్ దగ్గర శుక్రవారం మోటార్ సైకిల్ ను బొలెరో వాహనం ఢీకొనడము తో కలగళ్ల గ్రామానికి చెందిన జగన్నాథ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా భార్య వాసవి తీవ్ర గాయాల పాలైంది. 108 ద్వారా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కలగళ్ళ గ్రామం నుంచి అనంతపురం వైపు భార్యాభర్తలిద్దరూ మోటర్ సైకిల్‌పై వెళుతుండగా అనంతపురం నుంచి బళ్లారి వైపు వెళుతున్న బొలెరో వాహనాలు ఒకదాని వెనుక ఐదు వాహనాలు వెళ్తుండటంతో చెక్‌పోస్టు వద్దకు రాగానే వాహనాలు బ్రేకులు వేయడంతో ఒకదానిని ఒకటి ఢీకొనడంతో వాటిలో ఒక వాహనం ఎదురుగా వెళ్తున్న వాహనాలను తప్పించబోయి సైడ్‌కి వెళ్లి ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొనడంతో జగన్నాథ రెడ్డి అక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పసుపు జనసంద్రాన్ని తలపించిన పామిడి పట్టణం

టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవం...

వైసీపీని భూస్థాపితం చేయడానికి

ముగ్గురు త్రిమూర్తుల కలయిక...

విశాలాంధ్ర-పామిడి: భారత మాజీ ఉప ప్రధాని జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా వై జంక్షన్ పక్కన ఉన్న బాబూ జగజీవన్ రామ్ స్తూపంకి పూల మాలలు వేసి ఘన నివాళ్లులు అర్పించారు అనంతరం ర్యాలీగా అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి గుంతకల్ నియోజకవర్గం అభ్యర్థి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడుతూ ఎండని సైతం లెక్క చేయకుండా కార్యక్రమానికి వచ్చిన తెలుగుతమ్ముళ్లకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మీ ఆప్యాయత అనురాగం ఎల్లప్పుడూ మా పై ఉంచి రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసేందుకు సైనికుల్లా పనిచేయాలని కోరారు. మోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఏకం అయ్యి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడానికి ఈ కూటమి ఉందన్నారు. సొరకాయల పేట గ్రామం నుండి వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. గుమ్మనూరు జయరామ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, కెసి హరి, పత్తి హిమబిందు, గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్‌ను కలిసిన జిల్లా అధ్యక్షుడు

విశాలాంధ్ర-కూడేరు: ఎస్సీ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశారు. దీంతో కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీనుగ మురళి శుక్రవారం అనంతపురంలో శంకర్ ఇంటిదగ్గరకు వెళ్ళి శుభాకాంక్షలు తెలిపి అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి కాంగ్రెస్ అధికారములోకి రాగానే రైతులకు 2లక్షల రుణమాఫీ తో మహిళలకు ఉచిత బస్సు పాసు తదితర గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల వాసు గంజి గోవిందు, కిసాన్ సెల్ అధ్యక్షులు అమర్నాథ్, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ కవిత పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ఆందోళన చేపట్టిన వాల్మీకి సంఘం నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : కొనకొండ్ల గ్రామంలో గురువారం రాత్రి గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు వాల్మీకి విగ్రహానికి సంబంధించిన చేతులను ధ్వంసం చేశారు. ఉదయమే దీనిని గమనించిన వాల్మీకి కులస్తులు, ఆ సంఘం నాయకులు కొనకొండ్ల గ్రామంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. విషయము తెలుసు కున్న పోలీసులు హుటాహుటిన గ్రామానికి వెళ్లి ఆందోళన కారులకు నచ్చ చెప్పారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి అరెస్టు చేస్తామని ఆందోళన విరమించాలని పోలీసుల విజ్ఞప్తి చేయడంతో వారు ఆందోళనను విరమించారు.

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న... మెట్టు విశ్వనాథ రెడ్డి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : డి.హీరేహాల్ మండలంలోని గొడిసెల పల్లి గ్రామంలో ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నియోజకవర్గం వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కుమారుడు మెట్టు విశ్వనాథ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడిసెల పల్లి గ్రామ ప్రజలందరిపై ఎల్లమ్మ అనుగ్రహం ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మీ, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో లోటుపాట్లు ఉండొద్దు

విశాలాంధ్ర-రాప్తాడు: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని రాప్తాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంతబాబు సూచించారు. మండలంలోని పంగల్ రోడ్డు సమీపంలో ఉన్న టీటీడీసీలో శుక్రవారం అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండలాల పీఓ, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వసంతబాబు మాట్లాడుతూ ఖచ్చితంగా మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఈవీఎం, వీవీప్యాట్ వినియోగంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.

సలకంచెర్వులో టీడీపీలోకి 50 కుటుంబాలు

విశాలాంధ్ర-శింగనమల : తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి సమక్షంలో సలకం చెరువు టిడిపి సీని యర్ నాయకులు నాయకులు లాయర్ ఈశ్వర్ రెడ్డి, ముత్యాల రాఘవరెడ్డి ఎక్స్ ఎంపీపీ, టీ తిరుపాల్ మాజీ సర్పంచ్, బాలరాజు, బాలకృష్ణ, అగ్రహారం. బయన్న,ల ఆధ్వర్యంలో బండారు శ్రావణి శ్రీ నివాసంలో తెలుగుదేశం పార్టీలోకి కండువా కప్పుకొని చేరారు. పార్టీలోకి ముత్యాల సూర్యనారా యణ, ముత్యాల నవీన్ కుమార్, ముత్యాల నారప్ప, ముత్యాల ఆదినారాయణ, ముత్యాల సూర్యనారా యణ, తాటాకులు నాగేంద్ర, కుళాయి స్వామి, ముత్యాల రాజా రాముడు, బందెల పెద్ద కోనప్ప, బందెల పరమేష్, ముత్యాలవెంకటనారాయణ, ముత్యాల కాశీనాథ్, ముత్యాల వీరాంజనేయులు, ముత్యాల మధు, బందెల శివ, పెరవలి లాలెప్ప, ముత్యాల లక్ష్మన్న, రాము, ముత్యాల నాగరాజు, ముత్యాల నగేష్, ముత్యాల వెంకటనారాయణ, ముత్యాల కుల్లాయప్ప, ముత్యాల నారాయణస్వామి, ముత్యాల రాధాకృష్ణ, ముత్యాల రామకృష్ణ, ముత్యాల వరదరాజులు, ముత్యాల చిన్న నాగయ్య, ముత్యాల పెద్ద నాగయ్య, ముత్యాల జగన్ మోహన్, బందుల చిన్న కోనప్ప.లు తెలుగుదేశం పార్టీలో చేరారు.

చర్చా వేదికకు పార్టీ రాజకీయ నాయకులు సిద్ధం కావాలి

విశాలాంధ్ర -రాయదుర్గం : అన్నదాతల పరిష్కార మార్గాలు అంశంపై ఏర్పాటు చేసే డిబేట్లో చర్చ వేదికలో అన్ని పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొనాలని రాయదుర్గం అన్నదాతల సమస్యలు వాటి పరిష్కార మార్గాలు అంశంపై ఒక డిబేట్ నిర్వహించాలని రాయదుర్గం రైతు రక్షణ వేదిక రాయదుర్గం పట్టణంలో త్వరలో ఈ డిబేట్‌ను నిర్వహించబోతున్నట్లు రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతా పరెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. శాసన సభ్యత్వానికి పోటీపడుతున్న ప్రతిఒక్క రాజకీయ పార్టీ అభ్యర్థి పాల్గొనాలని తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గం లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ రైతుల ప్రధాన సమస్య అయిన సాగునీటి సాధన కోసం ఏర్పాటుచేసిన రాయదుర్గం రైతు రక్షణ వేదిక ఆధ్వర్యంలో త్వరలో ఈ చర్చ వేదికను డిబేట్ ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసే వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులంతా ఈ డిబేట్లో పాల్గొని రాయదుర్గం రైతుల సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారో తెలియజేయాలన్నారు. కొంతమంది అభ్యర్థులు బిటిపి కు జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకొస్తామని, ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని, లక్ష ఎకరాలకు సాగునీరు అందిం చడమే ధ్యేయమని ప్రకటించిన వారందరికీ ఇదే మా ఆహ్వానమని అన్నారు. చర్చా వేదికలో అభ్యర్థులంతా పాల్గొని శాసనసభ్యులుగా గెలిస్తే నియోజకవర్గ రైతుల కోసం ఏ ఏ పనులు చేస్తారో వివరించాలని కోరారు. అదేవిధంగా ప్రతి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రైతుల కోసం ప్రత్యేక మానిఫెస్టో ఏర్పాటు చేసుకొని రావాలని కోరారు. డిబేట్ ద్వారా ప్రతి అభ్యర్థి రైతుల సమస్యల పరిష్కారానికి ఏ విధంగా కృషి చేయబోతున్నారు అనే విషయాన్ని క్షుణ్ణంగా తెలపాలన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 6, ఏప్రిల్ 2024

నేటి నుంచి సుమోటివ్ అసైన్మెంట్-2 పరీక్షలు

మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈనెల ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు సుమోటివ్ అసెస్మెంట్-2 పరీక్షలను నిర్వహించవలసినదిగా మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వారికి ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు, 9వ తరగతి వారికి ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12:15 వరకు నిర్వహించాలని తెలిపారు. తెలిపిన షెడ్యూల్ తేదీల ప్రకారం ఆయా సబ్జెక్టు పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు కూడా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు నీటి వ్యవస్థ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎక్కడ కూడా ఇటువంటి లోటు పాట్లు లేకుండా తగిన వసతులు విద్యార్థులకు కల్పించాలని వారు ఆదేశించారు. పై తెలిపిన పరీక్షల షెడ్యూల్ తేదీలను విద్యార్థులకు సర్క్యులర్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు.

నా ఒక్కడికే ఓటు అడిగే హక్కు ఉంది

సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరా వెల్లడి

విశాలాంధ్ర-గుడిబండ : అమరాపురం మండలంలోని హనుమంతనపల్లి బుల్లెపల్లి, కారదాసనహట్టి ఉప్పర్లపల్లి, బసవనపల్లి ఆరోనహళ్లి,తాండ,కనకనపల్లి, ఆలద పల్లి, సున కల్ల రహోట్టి, కరేకల్లు, కె.గొల్లహోట్టి, కరేకల్లు.గొల్లహోట్టి రంగాపురం, పెల్లుబండ, కె.శివరం, యం.శివరం, పి.శివరం, ఎన్నికల ప్రచారంలో భాగంగా మళ్లీ మన మడకశిర పిలుస్తుంది రా...? కదలిరా కలిసి రా...? ఈ కార్యక్రమాన్ని ఎన్నికల ప్రచార గ్రామ సభలను మండల కన్వీనర్ గురుమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిడబ్ల్యూసి సభ్యులు మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరికెర సుధాకర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ మడకశిర ప్రాంతంలో ఓటు అడిగే హక్కు నాకు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, ఎందుకంటే గత 30 సంవత్సరాలుగా నేను చేసిన ప్రతి వాగ్దానాన్ని మా ప్రాంతం ప్రజలకు పూర్తిగా నెరవేర్చానని ప్రస్తుత ప్రాంతీయ పార్టీలు టిడిపి ఐదు సంవత్సరాలు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో సుధాకర్‌ని గెలిపిస్తే రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఏర్పాటైన ఆ ప్రభుత్వాన్ని మెడలు వంచి మడకశిరలో ఆ ప్రభుత్వంతో పని చేయించే బాధ్యత నేనే తీసుకుంటున్నానని తెలిపారు. మన ప్రాంతానికి అవసరమైన రైల్వేలైన్ పనులు, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేస్తామని, హంద్రీ నీవా ద్వారా ప్రతి చెరువుకు నీళ్లు తెస్తామని, ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు చూడడమే నా లక్ష్యం అన్నారు. రేకులకుంట గ్రామ పరిసర ప్రాంతాల 1600 ఎకరాలతో పరిశ్రమలు ఏర్పాటు చేయడం శాశ్వతమైన పనిని సృష్టించి మడకసిర ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపి స్తానని తెలిపారు ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ మాట్లాడుతూ గతంలో రఘువీరా రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు మా ప్రాంతంలో ఉన్న రైతులకు 70 శాతం. వేరుశనగ పంటకు ఇన్పుట్ సబ్సిడీ అందించినది కాంగ్రెస్‌తోనే సాధ్యమైందని తెలిపారు.

ఆసుపత్రిలో రోగులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మందికి శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్స్ లను వైద్యులు సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ జూలర్స్- మోకా అనురాధ మురళీధర్ వారి విరాళం ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి, డాక్టర్ నజీర్లు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి సేవలు రోగులకు వరం లాగా మారాయని తెలిపారు.కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

చేనేత సమస్యలను సత్యకుమార్ యాదవ్ తప్పక పరిష్కరిస్తారు..

విశాలాంధ్ర-ధర్మవరం : 56 సంవత్సరాల తర్వాత బీసీకి ధర్మవరంలో టికెట్ రావడం శుభదాయకమని, టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్ ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం హర్షించదగ్గ విషయమని ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ కన్వీనర్ శంకరపు జయ శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గురువారం జరిగిన ర్యాలీలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు ధర్మవరంలోని ప్రజలు చేనేత వర్గానికి చెందిన వందలాదిమంది పాల్గొని, విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. కనీవిని ఎరుగని రీతిలో ప్రజలు కూడా ఆహ్వానించడం శుభసూచకం అని తెలియజేశారు. బీసీ సోదరులందరూ కూడా సత్యకుమార్ యాదవ్‌కు పూర్తి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ధర్మవరం స్వర్ణ యుగంగా రాబోతున్నదని, ఎండలు కూడా లెక్కచేయకుండా ప్రజలు ఎదురుచూడడం నిజంగా హర్షించతగ్గ విషయమని తెలిపారు. చేనేతల సమస్యల పరిష్కారానికై వారికి వినతి పత్రాన్ని కూడా అందజేయడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో తప్పనిసరిగా ఈ విషయాన్ని తెలిపి పరిష్కారిస్తారన్న నమ్మకం మాకు ఉందని ఆశాభావాన్ని వ్యక్తంను చేశారు. ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్‌కు కమలం గుర్తుకే వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఫ్యానుకు ఓటు వేస్తే ఉరే..

ఎంపీ అభ్యర్థి బికే, ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రజలు ఆలోచించండి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే అదే ఫ్యాన్‌కు ఉరి వేసుకోవాల్సిన పరిస్థితి భవిష్యత్తులో ఏర్పడుతుందని.. జగన్ ఓ హిట్లర్ ఓ నియంత అని శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎంపీ అభ్యర్థి బి.కె పార్థసారధి, పెనుగొండ ఉమ్మడి అభ్యర్థి సవితమ్మలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని బాబు వస్తే పరిశ్రమలు వస్తాయని ప్రతి ఒక్కరూ గోరంట్ల ప్రాంతంలో అనుబంధ సంస్థలు రావాలన్నా అభివృద్ధి చెందాలన్నా సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. శుక్రవారం గోరంట్ల మండలంలోని వానవోలు పంచాయతీ కొలిమి పల్లి వానవోలు తండా గుంటిపల్లి వానవోలు తదితర గ్రామాలలో టీడీపీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు, ప్రచార కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ అధ్యక్షులు వెంకట రాముడు నియోజకవర్గ పరిశీలకులు నరసింహ రావు తో పాటు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 19 లో ఈఏపీ గ్రాంట్ కింద కొలిమి పల్లి గ్రామానికి రోడ్డు మంజూరు చేయడం జరిగిందని, ప్రస్తుత ఎమ్మెల్యే పూర్తి చేయలేక పోయారని టిడిపి అధికారంలోకి రాగానే వెంటనే రోడ్డుతో పాటు ఇల్లు మంజూరు చేస్తామన్నారు జగన్ నిర్వాకంతో 20 ఏళ్లు రాష్ట్ర వెనక్కి పోయిందని వాలంటీర్లు కూడా కొంతమంది వైఎస్ఆర్ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోర్టు కూడా తీర్పు ఇవ్వడం జరిగిందని వాలంటీర్లను పెన్షన్ల పంపిణీకి దూరంగా ఉంచాలని చెబితే టిడిపి వారే పెన్షన్లు ఇవ్వకుండా చేశారని అనవసర ఆరోపణలు చేస్తూ కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. సవితమ్మ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఓటు అడిగే హక్కు తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్ పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు గిరిధర్ గౌడ్ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బెల్లాల చెరువు చంద్ర పాల్గొన్నారు.

నా సేవలను గుర్తించడం లేదనే వైసీపీకి రాజీనామా..

చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిర్రాజ్ నగేష్

మాట్లాడుతున్న గిర్రాజ్ నగేష్...

విశాలాంధ్ర-ధర్మవరం: 2006 నుంచి తాను వైఎస్ఆర్సిపి పార్టీకి ఎనలేని సేవలు చేశానని, పార్టీ కోసం తన ఆస్తులను కూడా త్యాగం చేశానని, కానీ ఇప్పటివరకు నాకు తగిన గుర్తింపు లేకపోవడం వల్లనే వైసీపీ పార్టీకి రాజీనామా చేయాల్సి వచ్చిందని ఆ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిర్రాజు నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సెమీనారాయణ స్వామి ఆలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కీర్తిశేషులు వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పటినుండి తాను పార్టీకి సేవలు అందించడం జరిగిందని, మొట్టమొదటిసారిగా అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చేనేత కార్మికుల సమస్యలపై మహాసభను తన ద్వారానే ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ ఆనాటి నుండి ఈనాటి వరకు తనకు ఎటువంటి గుర్తింపు లేకపోవడం నన్ను ఎంతో బాధకు గురి చేసిందని తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని, ప్రస్తుత ఎమ్మెల్యే నన్ను ఎదగనీయకుండా చేశారని, చేనేత నాయకుల్ని బీసీలను అనగా తొక్కడం జరిగిందని తెలిపారు. ధర్మవరంలో దీక్ష చేసినప్పుడు పాద యాత్ర ఓదార్పు యాత్రకు కూడా తాను పాల్గొన్నానని, ఇటీవల ముఖ్యమంత్రి జగన్ బత్తలపల్లి వచ్చినప్పుడు కలవడానికి వెళితే కనీసం ఎమ్మెల్యే కలవడానికి కూడా అవకాశం ఇవ్వలేకపోవడం నన్ను ఎంతగానో బాధకు గురిచేసిందని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో కొనసాగితే బీసీలకు చేనేతలకు గుర్తింపు ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో ఏ పార్టీలో చేరేది అనేది పత్రిక ముఖంగా తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు చేనేత నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో శుక్రవారం యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బైరాపురం గ్రామానికి చెందిన కరుణాకర్ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం వారి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మృతి చెందిన విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో కన్నీరు మున్నీరైయ్యారు అయ్యారు. మృదేహాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి ,విచ్చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి ,జనార్ధన్ రెడ్డి ,మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జగన్ పాలనకు స్వస్తి పలుకుదాం

విశాలాంధ్ర-కొత్తచెరువు: వైసీపీ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని రాబోయే ఎన్నికలలో వారికి తగిన గుణపాఠం చెప్పాలని. పుట్టపర్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, టిడిపి నాయకుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తెలిపారు. పోతులకుంట మరుకుంటపల్లి గ్రామాలలో శుక్రవారం ప్రచారానికి వెళ్ళగా టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతి ఇంటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ.ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను కూడా ప్రభుత్వమే వాడుకొని గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే పుట్టపర్తి నియోజకవర్గంలో గ్రామాల్లో రోడ్లు తాగునీరు మౌలిక సదుపాయాలు, మినీ మేనిఫెస్టో 6 గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే సచివాలయాలను గ్రామ వాలంటరీలను కూడా యధావిధిగా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు చారిత్రాత్మక అవసరం

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్

విశాలాంధ్ర - అగళి : రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ గెలుపు చారిత్రత్మాక అవసరమని తెదేపా, జనసేన, భాజపా ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టీడీపీ జయహెూ బీసీ కార్యక్రమం నిర్వహిస్తోందని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే బిసిలకు న్యాయం జరుగుతుందని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్కే కళ్యాణమండపంలో రాష్ట్ర వక్కలిక సాధికార కన్వీనర్ వీయం పాండురంగప్ప అధ్యక్షతన బీసీ నాయకులతో కలిసి జయహెూ బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వి ఎం పాండురంగప్ప మాజీ జడ్పీటీసీ రామక్రిష్ణ యాదవ్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక బీసీలు అని తెలుగుదేశం పార్టీ వల్ల బీసీలకు ఎంతో న్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు .. బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ అని బిసిలంతా ఏకతాటిపైకి వచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకొందామని మడకశిరలో డాక్టర్ సునీల్ కుమార్‌ని ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు.అనంతరం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత టీడీపీదేనని, 34 శాతం ఉన్న రిజరేషన్లను 24శాతానికి తగ్గించి జగన్‌రెడ్డి బీసీలకు అన్యాయం చేశారన్నారు. అనంతరం అగళి, ఎంఎంపాళ్యం రామాపురం ఇరిగేపల్లి నందరాజనపల్లి ఇరిగేపల్లి గొల్లహట్టి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం

విశాలాంధ్ర-పుట్టపర్తి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, అటువంటి మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడమే నిజమైన నివాళి కలెక్టర్ పి అరుణ్ బాబు పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం కలెక్టర్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిఆర్ఓ కొండయ్య సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారులతో, జిల్లా అధికారులు, విద్యార్థినులతో కలసి జగ్జీవన్ రామ్ 117వ జయంతి మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సమానత్వంతో ఉండాలనే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాలతో పాటు స్త్రీలకు కూడా విద్య విషయంలో అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం. ప్రజలు తమ పిల్లలను ఉన్నత విద్యను చదివించాలని, అప్పుడే అటువంటి మహాత్ముల ఆశయానికి సార్ధకత చేకూరుతుందన్నారు. 30 సంవత్సరాలు కేంద్ర మంత్రి గాను , ఉపప్రధాని మంత్రిగా జగ్జీమన్‌రామ్ పని చేయడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, డిఆర్డిఏ పిడి నరసయ్య, సెరికల్చర్ జెడి పద్మావతి, వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఆర్టికల్చర్ అధికారి చంద్రశేఖర్ ఏపీఎంఐపి పిడి సుదర్శన్ పాల్గొన్నారు.

జీవితాన్ని ప్రజా సంక్షేమానికి అంకితం చేశారు

విశాలాంధ్ర-ధర్మవరం: బాబు జగ్జీవన్ రామ్ తన జీవితాన్ని ప్రజా సంక్షేమానికి అంకితం చేశారని ఎమ్మార్పీఎస్ నాయకులురెడ్డి, బూదెప్ప, గజ్జల రామాంజనేయులు, గజ్జల శివప్రసాద్, నారాయణ, పూజారి పెద్దన్న తెలిపారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని పెద్దమ్మ గుడి వద్ద ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంటరానితనం అనే వివక్షతను బాల్య దశలోనే ఎదుర్కొని వివక్షలేని స్వేచ్ఛ సమాజాన్ని ఏర్పాటు చేసిన మహనీయుడు జగ్జీమన్‌రావమ్ అని తెలిపారు. కార్యక్రమంలో నరసింహ, వరప్రసాద్, పవన్ కుమార్, నాగేపల్లి బాబు, భీమయ్య, శివమ్మ, పద్మావతి, నాగమ్మ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

విశాలాంధ్ర-ధర్మవరం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని బిజెపి పట్టణ, రూరల్ అధ్యక్షులు డిష్ రాజు, అరవింద్ రెడ్డి తుంపర్తి పరమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి దుస్సా కృష్ణ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పెద్దమ్మ గుడి ముందర ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ వివక్షత లేని స్వేచ్ఛ సమాజాన్ని సాధించాలని, దేశ ఉప ప్రధానిగా, రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా, కేంద్రమంత్రిగా తన జీవితాన్ని ప్రజాసంక్షేమానికి అంకితం చేసిన మహనీయుడు జగ్జీవన్‌రావమ్ అని తెలిపారు. కార్యక్రమంలో నబి రసూల్, రామ్మూర్తి నాయుడు, చిలకం సూర్యనారాయణ రెడ్డి, పూజారి మల్లికార్జున, నారాయణస్వామి యాదవ్, సయ్యద్ బాబా, మురళి గోపాల్, బండపల్లి రాజు, వంటి కొండ రాము పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సెట్టిపి జయ చంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిశేషు, ఎన్జీవో నాయకులు డాక్టర్ ఉరుకుందప్ప, మల్లికార్జునరెడ్డి జోన్ యూటీఎఫ్ నాయకులతో కలిసి స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. బాబు జగ్జీవన్ రామును స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జోన్ యూటీఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, రాంప్రసాద్, సాయి గణేష్, హెచ్. రామాంజనేయులు నాగేశ్వర్ రెడ్డి, వి.రామాంజనేయులు, కృష్ణ తేజ ,వేణుగోపాల్, ప్రదీప్, ఉమామహేశ్వర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి ఆర్థిక సహాయం అందించిన పల్లె

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మండలంలోని పలు గ్రామాల దళితులు, టిడిపి నాయకులు ఘనం గా నిర్వహించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ దళితులకు రాష్ట్రంలోని ప్రత్యేక అవకాశాలను, కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని దళితులను మోసం చేసి వారికి అన్యాయం చేసిన పార్టీ వైసిపి అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఎస్సీ ఎస్టీ కాలనీల అభివృద్ధి పైనే తొలి సంతకమని, వారికి అధిక సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తా మన్నారు. దళితులను హతమార్చి వారి శవాలను వారి ఇంటికే పంపించి శవరాజకీయాలు చేస్తున్న పార్టీ వైసిపి పార్టీఅని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి,మాజీ డీలర్ మల్లప్ప గారి లక్ష్మీనారాయణ,పూలకుంట్లపల్లి రమణ పాల్గొన్నారు.

పెనుకొండ బార్ అసోసియేషన్లో

విశాలాంధ్ర-పెనుకొండ: స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బాపూజీ గా ప్రసిద్ధమైన పేరుగాంచి, బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత పార్లమెంటులో 45 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులతో పాటు భారత ఉప ప్రధానిగా వ్యవహరించిన బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం పెనుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మదనమోహన్ రెడ్డి ,ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు గురించి కొనియాడారు, న్యాయవాదులు అబుబకర్, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, శ్రీరాములు, సుబ్రహ్మణ్యం, విశ్వనాథ్ నాయక్ పాల్గొన్నారు.

మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు శ్రీనివాస్లు మాట్లాడుతూ బాబు జగజీవన్ రావు దేశానికి చేసిన సేవలు బడుగు బలహీన వర్గాల కోసం అతను చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమం లోమాదిగ ఉద్యోగులు శ్రీనివాసులు, ఈశ్వర్, గోవింద్, నాగరాజు హరీష్ పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

పెనుగొండ దళిత సంఘాల ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-పెనుకొండ: స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం పెనుకొండ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పులమాల వేసి ఘన నివాళి అర్పించిన రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్ భర్త శ్రీచరణ్ రెడ్డి మరియు పట్టణ వైసీపీ నాయకులు. పాల్గొన్నారు.

కావమ్మ మారయ్య తిరుణాలకు అంకురార్పణ

విశాలాంధ్ర-ఎన్‌పికుంట: మండల కేంద్రానికి సమీపంలో ఉన్న కొత్త రోడ్డు వద్ద ప్రకృతి రమణీయమైన సువిశాల పాపాఘ్ని నది తీరాన వెలసిన శ్రీ శ్రీ కావమ్మ,మారయ్య తిరుణాల మహెూత్సవ కార్యక్రమానికి శుక్రవారం అంకురార్పణ చేయడం జరిగిందని, అంకురార్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్ హాజరై కావమ్మ మారయ్య తిరుణాల ఉత్సవాలకు భూమి పూజ చేశారు. అమ్మవారి ఆలయం వద్ద ప్రతి ఏటా అంగ రంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో అన్ని హంగులతో జరిగే తిరణాల మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ద్వజ స్తంభం నిలుపు చేసి ఉత్సవాల నిర్వహణకు భూమిపూజను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కావు మారయ్య ఆలయం సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా ధ్వజస్తంభం ఏర్పాటుకు బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కావమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు బిజెపి నాయకులు బాబ్జాన్ వివరిం చారు. తిరుణాల మహెూత్సవ ఉత్సవాల నిర్వహణకు తనవంతుగా రూ.10 ను ఆలయ కమిటీ సభ్యులు అందించారు. కావమ్మ మారయ్య తిరుణాలను ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బాబ్జాన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు రమణ, మండల మైనారిటీ మోర్చా అధ్యక్షులు చాంద్ బాషా పాల్గొన్నారు.

కేంద్ర నిధులను పక్కదోవ పట్టించారు..

ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: కేంద్ర ప్రభుత్వ నిధులను, అదేవిధంగా సంక్షేమ పథకాలను మోసం చేస్తూ నేటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మోసపూరితం పూర్తి దశలో జరిగిందని జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ మండిపడ్డారు. తొలుత పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి వారు ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులను సంక్షేమ పథకాలను నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తే నేటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం దానిని పక్కదోవ పట్టించి ఆ పార్టీ పేరుతో ప్రజలకు అందజేయడం దారుణము కాదా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇళ్ల నీటి విషయంలో గానీ ఇళ్ల పట్టాల విషయంలో గానీ లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్యాయం జరిగిందని మండిపడ్డారు. అభివృద్ధి సంక్షేమ పథకాలపై చర్చలకు సిద్ధమా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డిని సవాల్ విసిరారు. ఉపాధి హామీ పథకంలో కూడా లబ్ధిదారులకు, కరెంటు బకాయి వసూళ్లపై మోసం జరిగిందని, ఎక్కడ కూడా అభివృద్ధి అనేదానికి సంకేతాలు గాని నిదర్శనాలు గాని లేవని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న కబ్జాలపై అతి త్వరలో వాటిని బయటపెడతామని సవాల్ విసిరారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరించుటలో స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి పూర్తిగా విఫలమయ్యారని, త్వరలో నియోజకవర్గంలో పర్యటించి ప్రజలకు న్యాయం చేకూర్చేలా తాను కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సాకే ఓబులేసు, జింక చంద్రశేఖర్, అంబటి సతీష్, శంకర చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పనికుమార్, కేశగాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టీడీపీలో చేరిక..

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గ పరిధిలోని రొద్దం మండలంకు చెందిన క్రిష్టప్ప ఆధ్వర్యంలో వైసిపి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఈశ్వర్, రామంజి,వెంకటేశులు , ముత్యాలు, మూర్తి, రమేష్, సంతోష్ వైసీపీ పార్టీని వీడి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఆమె మాట్లాడుతూ యువత భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లోనూ అనుభవం ఉన్న వ్యక్తిని ఎంపిక చేసుకోవాల్సిన అవసరం యువతకు ఉన్నదని, యువత తెలుగుదేశం పార్టీకి బాగా ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 6, ఏప్రిల్ 2024

మమ్మల్ని పట్టించుకోకుంటే.. వదులుకోవడానికి సిద్ధం..?

లేపాక్షి వైసీపీలో అసమ్మతి పొగలు.. ప్రచారానికి సీనియర్ నాయకులు దూరం
ఆత్మీయ సమావేశానికి సిద్ధమైన అసమ్మతి నేతలు

విశాలాంధ్ర-లేపాక్షి : పార్టీ ఆవిర్భావం నుండి ప్రతిపక్షంలో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేసి కష్టపడుతున్నప్పటికీ కూడా మాపై నిర్లక్ష్యం చూపడంతో ఎన్నికల్లో మాతో పట్టించుకోకపోతే పార్టీ వదులుకోవడానికి సిద్ధం అనే విధంగా వైసీపీలోని అసమ్మతి వర్గం బహిరంగంగా చర్చించుకోవడం సమాచారం. అయితే గత కొద్ది రోజులుగా లేపాక్షి మండలంలో పార్టీలో నిరంతరం ఉంటూ ప్రజల మధ్య ఉత్సాహంగా పార్టీని ముందుకు తీసుకెళుతున్న కొంతమంది నాయకులు హిందూపురం నాయకులతోపాటు స్థానిక పార్టీ నాయకులు పట్టించుకోకపోవడంతో లేపాక్షి మండలంలో వైసిపి అసమ్మతి పొగలు బయటికి వస్తున్నాయి. కొంతకాలంగా పార్టీ బాధ్యతలు అప్పగిస్తామని హామీల మీద హామీలు ఇచ్చిన ఇంతవరకు నెరవేర్చకపోవడంతో ప్రజా ఆదరణ కలిగి సీనియర్ నాయకుడుగా ఉన్న బి శలమానేంపల్లి వేణుగోపాల్ రెడ్డి, ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంలో దూరముండడమే కాకుండా అన్ని కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు . పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా ఉండే వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రమేష్ రెడ్డి బోర్ల అంజన్ రెడ్డి మైనార్టీ సీనియర్ నాయకుడు ప్రస్తుత కో ఆప్షన్ నెంబర్ బషీర్ తో పాటు కొండూరు సిరివరం కంచి సముద్రం కల్లూరు కంచి సముద్రం తదితర పంచాయతీలోని కిందిస్థాయి నాయకత్వం కూడా అసమ్మతి జ్వాలలు వినిపిస్తున్నాయి. శనివారం సాయంత్రం కొంతమంది సీనియర్ నాయకులు రహస్యం మంతనాలు జరిపారు నాలుగైదు రోజుల్లో లేపాక్షి లో ఓచోట పెద్ద ఎత్తున ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి న్యాయం చేయకపోతే కార్యాచరణ నిర్ణయించే అవకాశం ఉందని సమాచారం. అయితే లోలోపలే ఈ వర్గంలోని సీనియర్ నాయకులు పురంలోని ముఖ్య నాయకుల వద్ద ఆవేదన చెందినప్పటికీ పార్టీకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మీ వంతు కృషి చేయాలని తెలుపగా ప్రచారానికి ప్రత్యేకంగా వాహనాలు సిద్ధం చేసుకున్నట్టు కూడా సమాచారం. పై నాయకుల తీరుపై ఆలోచన చేసిన ఓ పార్టీ పెద్ద నాయకులు గాలమేసినప్పటికీ పార్టీ ఆవిర్భావం నుండి ఉన్నాము కాబట్టి కష్టమైన నష్టమైన వైసీపీ పార్టీలోనే కొనసాగుతామని చెప్పినట్టు సమాచారం. పురం వైసిపి నాయకులు మండలంలోని వర్గ పోరును సరిదిద్దుతారో లేక సాగనంపడతారు అనే విధంగా బహిరంగ చర్చలకు లేపాక్షిలో తావిస్తుంది...

నోడల్ అధికారులు ఎన్నికల విధులను జాగ్రత్తగా చేపట్టాలి

- ఎన్నికల కమిషన్ సూచనలను అందరూ చదవాలి ... - అనంతపురం కలెక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: సాధారణ ఎన్నికల నేపథ్యంలో నియమించిన నోడల్ అధికారులు ఎన్నికల విధులను జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.వి.వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల కోసం నియమించిన నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులు కంగారు పడకుండా అందరూ స్పష్టతతో, క్రమశిక్షణతో, ప్రణాళికతో పనిచేయాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలను అమలు చేయాలన్నారు. ఏ సమస్య ఉన్నా కూడా 24 గంటల్లోగా పరిష్కరించా లన్నారు. ట్రైనింగ్ మేనేజ్మెంట్ కింద ఎన్నికల ట్రైనింగ్ చాలా ముఖ్యమైనదని, శిక్షణ ఇచ్చే వారికి అన్ని విషయాలు తెలిసి ఉండాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జరగాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై పూర్తి అవగాహన ఉండేలా చిత్తశుద్ధితో శిక్షణ కల్పించాలన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు నోడల్ అధికారులకు కేటాయించిన విధులు జాగ్రత్తగా చేపట్టాలని, ప్రతి ఒక్కరు 100 శాతం పని చేయాలన్నారు. సీ-విజిల్ యాప్‌లో వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాలలో విచారించి పరిష్కరించి రిపోర్ట్ లను అందించాలని, లేకపోతే అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమానంగా, బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాకు అబ్జర్వర్లు వస్తే రిపోర్టులను సమయానికి ప్రొఫార్మాలో అందించాలన్నారు.

వైసీపీ పార్టీలోకి చేరికలు..

విశాలాంధ్ర-పామిడి : పట్టణంలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం అభ్యర్థి వై.వెంకట్రాంరెడ్డి పామిడి పరిధిలోని కు పలు కాలనీకి చెందిన మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకట్రాంరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్, ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ పథకాలకు, జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెసు పార్టీలోకి చేరామని వారు చెప్పటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరూ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులే అని, వారికి పార్టీ తరపున సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, జానకిరామ్‌రెడ్డి, మధు సూదన్ రెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డి, పారుతీస్‌రెడ్డి, జోజోడే కుమార్, అసిఫ్, రజాక్, సాలెహ, సూరి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో శుక్రవారం కదిరి పట్టణానికి చెందిన డాక్టర్ సిరి, వారి కుటుంబ సభ్యులు, అమడుగూరు వైసిపి కన్వీనర్ సూర్యనారా యణ రెడ్డి చీకిరేవులపల్లి సర్పంచ్ సురేందర్ రెడ్డి శ్రీకాంత్‌లు, ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి ఏర్పాటుచేసిన చలివేంద్రంన్ని ప్రారంభో త్సవం చేశారు. అరుణ జ్యోతి.. గత రెండు సంవత్సరలుగా ఏర్పాటుచేస్తున్న డాక్టర్ సిరికి ఆశ్రమంలోని వృద్ధులు కృతజ్ఞతలను తెలియజేశారు.

విలువలతో కూడిన విద్యనందిస్తాం..

విశాలాంధ్ర-రాప్తాడు : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా విలువలతో కూడిన విద్యనందిస్తున్నా మని పలువురు వక్తలు పేర్కొన్నారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాల 15వ వార్షికోత్సవం సందర్భంగా క్రాష్- 2కె24ను ఘనంగా నిర్వహించారు. వార్షిక క్రీడాదినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా జెఎన్టియు స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ, పీడీ బి.జోజిరెడ్డి, బిగ్ బాస్ ఫేమ్ అమర్ దీప్ హాజరయ్యారు. విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని.. ఉన్నత విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉంటాయన్నారు. క్రీడల్లో విజేతలకు విన్నర్స్, రన్నర్స్ విభాగా లలో బహుమతులను ప్రధానోత్సవం చేశారు. కార్యక్రమంలో కరస్పాం డెంట్ విబిఆర్ శర్మ, చైర్మన్ టీవీ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వి.రవీంద్రారెడ్డి ఎండీ వి.రమాకాంత రెడ్డి, సీఈఓ ఎం. ఆనందకుమాం పాల్గొన్నారు.

ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేలు

విశాలాంధ్ర-తనకల్లు: 2024లో తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికి తిరుగుతూ మహిళా మండలి నాయకురాలు తోట సరోజమ్మ తన బృందంతో విస్తృత ప్రచారం శనివారం చేపట్టారు. రైతుకు ప్రతి ఏటా 20 వేల తో పాటు ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు 1500లు, యువతకు ఉపాధి లేదా రూ.3 వేలు ఇస్తామన్నారు.

చంద్రబాబుతోనే ఏపీకి దిశానిర్దేశం

విశాలాంధ్ర-రాప్తాడు (రామగిరి): టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు సీఎంగా ఉంటేనే ఏపీకి దిశానిర్దేశం, అభివృద్ధి చేస్తారని టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్. నారాయణ చౌదరి అన్నారు. రామగిరి మండలం గరిమేకలపల్లి గ్రామంలో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపోయించుకుని టీడీపీని అధికారంలో తెచ్చి వైసీపీ పాలనకు చరమగీతం పలుకుదామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, మండల క్లస్టర్ శివకుమార్, మాజీ ఎంపీపీ పరంధామ పాల్గొన్నారు.

జగ్జీవన్ రావ్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి ఉత్సవాలను రాయదుర్గం పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కార్యాలయంలో బాబుజగ్జీవన్ రామ్ త్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. దళిత అభ్యున్నతికి. పాటుపడిన వ్యక్తిని కొనియాడారు. టీడీపీ కార్యాలయంలో దళిత నాయకులు. ఎం.ఆనందు, మల్లికార్జున, నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ కార్యాలయంలో నాయకులు గోవిందప్ప, బి.టి.పి.గోవిందు, రామాంజనేయులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర- యాడికి : రాయలచెరువు గ్రామంలో ఉన్న మక్కా మసీదు ఆవరణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ 30 రోజుల పాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు. మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కుల శేఖర నాయుడు, రవికుమార్ రెడ్డి, నత్యనారాయణ, ఇస్మాయిల్, బాబా, సూరి,అశోక్, అల్లాబకష్, మణికంఠ, సూర్య నారాయణ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంఆండ్ హెచ్‌ఓ

విశాలాంధ్ర-ఎన్‌పి కుంట: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శుక్రవారం జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ నాగేంద్ర కుమార్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది పని తీరుపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు అందించాల్సిన వైద్య సేవలను సకాలంలో అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి వివరించారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఎం.ఎల్.హెచ్.పీలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న మంచినీటి సమస్యనువెంటనే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలు ఎంతో ప్రయాసపడి వైద్య కేంద్రానికి వస్తుంటారని వారందరికీ మంచినీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఆసియా, ఆనంద వర్ధన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాగ దేవత విగ్రహం పునరుద్ధరణ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలోని కదిరి హిందూపురం మార్గ మధ్యంలో పురాతనమైన మహిమాన్వితమైన నాగదేవతా విగ్రహం ఉండడం నిత్యం భక్తులతో పూజలు పునస్కారాలతో విరాజిల్లుతూ వుండేది, కాస్త ఇరుకు మార్గం కావడంతో ఏదో ఒకవాహనం ఢీకొని ఆ విగ్రహం ప్రక్కకు జరిగిపోతు ఉండేది. గ్రామ ప్రజలు విగ్రహాన్ని అదే స్థానంలో పెట్టి పూజలు చేసుకునే వారు ముఖ్యంగా శ్రీకృష్ణదేవరాయల కాలంనాటి లక్ష్మీమాధవారాయస్వామి దేవాలయానికి, గ్రామానికి సంబంధించిన నవనాగబంధ విగ్రహాలలో ఒకటి చిత్రావతి నదికి మాధవ రాయస్వామి దేవాలయానికి మధ్యభాగాన వున్న అతిపురాతన నాగదేవతా విగ్రహం కొన్నినెలల క్రితం భిన్నమవ్వడంవలన అదేస్థానంలో నూతనంగా నాగదేవతా విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనే వుద్దేశంతో సర్పంచ్ సరోజానాగేనాయక్ కి రాజపురోహితులు భాస్కర తారానాథస్వామి, భాస్కర మేఘనాథస్వామిలు తెలియచేయడంతో వారు వెంటనే స్పందించి తమవంతు సహాయ సహకారాలను సంపూర్ణంగా అందిస్తామని తెలియచేశారు, రావికట్టకు దగ్గరలో యథాస్థానంలో ప్రతిష్టించుటకు నిర్ణయించారు. మూడురోజులుగా మేఘనాథస్వామి వెంకట్రెడ్డి విగ్రహాన్ని కూర్చోబెట్టే పీఠము ఏర్పాటుకోసం ఎంతోశ్రమించి ఒక ధృఢమైన నల్లరాతి దిమ్మిని క్వారీ నుండీ తీసుకొచ్చిన తరువాత నూతన విగ్రహానికి తారానాథస్వామి ఆనందు బొలెరో శీన మణికంఠ మేదర శీన కొండాపురం మురళి శబరీష్ సుకుమార్ ప్రభాకరరెడ్డి, టీచరు చంపకమాలిని, తమ వంతు విరాళాలను సమర్పించారు. శుక్రవారం ఆ విగ్రహం ఉన్న చోటే చాలా వైభవంగా శాశ్వతంగా భద్రంగా ఉండేలా ఆ విగ్రహాన్ని శ్రీ తారానాద్ శర్మ స్వామి మేఘనాథస్వామి అధ్వర్యంలో వైదికంగా పూజాదికాలు నిర్వహించి పునః ప్రతిష్టింప జేశారు, ఈ పూజా కార్యక్రమంలో గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజా నాగేనాయక్ పాల్గొని ఈ కూడలిని సుబ్రహ్మణ్యస్వామి సర్కిల్‌గా పిలవాలని నామ కరణం చేశారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని గన్నేవారిపల్లె కాలనీలో శుక్రవారం ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురైన లక్ష్మీదేవి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. గన్నేవారి పల్లె కాలనీ ఎంపీటీసీ లింగంపల్లి రవి శంకర్, టిడిపి నాయకులు రఘు రామయ్య విషయం తెలిపారు. తనకు చేతనైనంత సహాయంగా ఉమ్మడి గురుప్రసాద్ సేవ ట్రస్ట్, తెలుగుదేశం నాయకులు రఘురామయ్య తరపున బియ్యం ప్యాకెట్, నిత్యావసర సరుకులు పంపిణీ చేశామన్నారు. దాతలు ఎవరైనా స్పందించి పిల్లవాడి మేన మామ ఫోన్ పే నెంబర్ సిరివెళ్ల శివ 9133649152కు వారి కుటుంబానికి సహాయం చేస్తే బాగుంటుందని తెలియజేశారు.

పేద ప్రజల సేవే మా లక్ష్యం..

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని చిన్న బజార్ లో ఉన్న ఫయాజ్ భాషా సేవా ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఫయాజ్ భాషా సేవా ట్రస్ట్ అధ్యక్షుడు ఫయాజ్ భాష 2వేల మంది బీడీ కార్మికులకు, పేద ప్రజలకు, జర్నలిస్ట్ కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని తన వంతు సహాయం అందిస్తున్నానని, కొద్ది రోజుల క్రిందట పేద ప్రజలకు ఇంటి స్థలాలు పంపిణీ చేశానన్నారు. కులాలకతీతంగా పేద ప్రజల కోసం వడ్డీ లేని రుణాలు మంజూరు చేశానన్నారు. ఉచిత రక్త పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు, క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశానన్నారు. కార్యక్రమంలో కొడవండ్లపల్లి వలి, స్వర్ణకారుల సంఘం నాయకులు రియాజ్, పోట్ల షఫీ, వక్ బోర్డ్ అధ్యక్షులు షాషావలి, ఉపాధ్యక్షుడు వై.మహబూబ్ బాషా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నూతన జిల్లా అధ్యక్షుడికి సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం బి,వి,వెంకటరాముడు సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు వెంకట్ రాముడు సన్మానించారు. శుక్రవారం నియోజకవర్గంలోని గోరంట్ల మండలంలోని వానవోలు పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మతో పాటుగా ఎంపీ అభ్యర్థి పార్థసారధితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించామన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: బెళుగుప్ప మండలం హానిమిరెడ్డిపల్లి వద్ద శుక్రవారం జరిగిన బ్రహ్మసముద్రం ఉన్నత పాఠశాలకు చెందిన తిప్పేస్వామి, బెళుగుప్ప ఉన్నత పాఠశాలకు చెందిన తిప్పేస్వామి, లక్ష్మంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన రామచంద్ర, రామశేఖర్‌లు అనంతపురంలో 10వ తరగతి పరీక్ష పేపర్ స్పాట్ వాల్యూయేషన్ హరి కృష్ణ కారులో వెళుతుండగా హానిమిరెడ్డిపల్లి వద్ద మరొక కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరు ఉపాధ్యాయులకు స్వల్ప గాయలతో బయటపడ్డారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్ర బాబు అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్లారు.

వీరాంజనేయులును అధిక మెజార్టీతో గెలిపించండి...

విశాలాంధ్ర-శింగనమల: ముఖ్యమంత్రి వైయస్ జగనన్న ఆశీస్సులతో ప్రజల ముందుకు వస్తున్న తన భర్త వీరాంజనేయులు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ సిహెచ్ ప్రమీల ఓటర్లను అభ్యర్థించారు. బుక్కరాయసముద్రం మండలం నీలాంపల్లి, కొత్త చెదళ్ల, రోటరీపురం గ్రామాలలో వైయస్సార్ ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మరోసారి జగనన్నను చేసుకుంటే సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగుతాయని, పేదలకు పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో జగనన్నని ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు.

చిరస్మరణీయులు జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర-శింగనమల: ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు తొలిభారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా అనంతపురం పట్టణంలోని మహనీయుని విగ్రహానికి ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ నాయకత్వం వ్యక్తిత్వం సేవ ప్రజాస్వామిక వ్యవస్థకు గొప్ప బలాన్ని చేకూర్చి పెట్టారనితెలిపారు, నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శ్రమించాడన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో యువకుడి మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణం ఎదురు బసవన్న గుడి సమీపంలో ఉన్న ధనుష్(17) అనే యువకుడు వడదెబ్బ కారణంగా మృతి చెందారు. సంఘటనపై తల్లిదండ్రులు రేణుకమ్మ, మల్లికార్జున మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ధనుష్ తీవ్రమైన ఎండ వేడిమికి గురి కావడం జరిగిందని అదే రోజు రాత్రి తీవ్రమైన జ్వరంరావడంతో ఉరవకొండలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించామని అయినప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో గురువారం రాత్రి మృతి చెందాడని తెలిపారు. ధనుష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సోనియా శీన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఆత్మీయ కలయిక.....

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో శుక్రవారం గడంగ వీధిలోని మహమ్మదీయ మసీద్ నందు రంజాన్ ఉపవాసాలలో భాగంగా ఆఖరి శుక్రవారం అయినందున ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులు ఎంపీ అభ్యర్థి షాహీన్ ఏఐసీసీ సభ్యులు కేటి శ్రీధర్ మసీదుల ప్రార్థన చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆత్మీయ కలయిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్‌కు నివాళి...

శాలాంధ్ర-పెనుకొండ: స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో బాబు జగజ్జీవన్ రావు జయంతి కార్యక్రమాన్ని బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు న్యాయవాది శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శివరామకృష్ణ మాట్లాడుతూ బాబు జగజీవన్‌రామ్ అనేక అడ్డంకులు అధిగమిస్తూ జాతీయ కాంగ్రెస్‌లో ఆనాటి కేంద్ర ప్రభుత్వంలో అనేక మంత్రి పదవితో పాటు జనతా ప్రభుత్వంలో దేశ ఉప ప్రధానిగా, అణగారిన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో వెంకటేషు, రవి కుమార్ రోద్దంబాబు, రామాంజనేయులు నరసింహులు పాల్గొన్నారు

వైసీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: వైసీపీ పార్టీ అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ యువ నేత ప్రణయ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉరవకొండ పట్టణం లక్ష్మీ నరసింహ కాలనీలో ప్రజా సంకల్పయాత్ర పేరుతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని పార్టీ అధికారంలోకి వస్తేనే పట్టణంలోని కాలనీలన్నీ కూడా అభివృద్ధి చెందుతాయన్నారు అర్హులందరికీ కూడా సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.

టీడీపీ పాలనలోనే ఉరవకొండ అభివృద్ధి

టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్

మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్ .

విశాలాంధ్ర-ఉరవకొండ : తెలుగుదేశం పార్టీ పాలనలోనే ఉరవకొండ అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి సాధించిందని వైసిపి ప్రభుత్వం వచ్చిన ఈ ఐదు సంవత్సరాలలో అభివృద్ధి పూర్తిగా కుంటపడిందని టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ అన్నారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలో చంద్ర బండ వీధి, గట్టు వీధి, మాలగేరి, గురికాల వీధి పోస్ట్ ఆఫీస్ కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వైసిపి అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి ఏమి అభివృద్ధి పనులు చేశారని ఓటేయాలని ప్రశ్నించారు. హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ పనులను చేపట్టడంలో కూడా విశ్వేశ్వర్‌రెడ్డి పూర్తిగా విఫలం చెందారన్నారు. ఉరవకొండ ప్రజలకు తాగు నీటిని అందించడంలోనూ జీబీసీ రైతులకు సాగునీటిని అందించడంలో కూడా ఆయన విఫలం చెందారన్నారు. తాను అధికారంలో ఉన్న లేకున్నా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, తెలుగు మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.